సాక్షి సంగారెడ్డి

శుక్రవారం : 1 : డిసెంబర్ : 2023



ఈవీఎంల అడ్డగింత

పీటీ వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ ఫొటో గుర్తు పక్కన ఇంకుతో మార్కింగ్ చేశారని ఆరోపిస్తూ ఈవీఎంలను తరలింపును అడ్డుకున్నారు. వివరాలు 8లో ▸



ఈవీఎంల మొరాయింపు

జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించిన ఎన్నికల్లో పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు.

వివరాలు 8లో ▸



ఆలయంలో భక్తుల సందడి

న్యాల్‌కల్ మండల పరిధిలోని రేజింతల్ గ్రామశివారులో స్వయంభూగా వెలసిన శ్రీసిద్ధి వినాయక ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. వివరాలు 9లో ▸

న్యూస్‌రీల్

ఓటేసిన కలెక్టర్ దంపతులు



ఓటేసిన కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్ కుటుంబ సభ్యులు

సంగారెడ్డి టౌన్ : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుటుంబ సమేతంగా సంగారెడ్డిలోని పాత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ శరత్ నేరుగా లైవ్ ద్వారా పోలింగ్‌ను పరిశీలించారు.

77 మంది హిజ్రాలు ఓటు



సిరా గుర్తు చూపుతున్న హిజ్రాలు

పటాన్‌చెరుటౌన్: పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 77 మంది హిజ్రాలు ఉన్నారు. వీరు అమీన్‌పూర్ పరిధిలో నివాసం ఉంటున్నారు. ఎన్నికల నేపథ్యంలో గురువారం జరిగిన పోలింగ్‌లో 77 మంది హిజ్రాలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకున్నప్పుడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని వారు పేర్కొన్నారు.

ఒక్క నిమిషం ఆలస్యం

పోలింగ్ కేంద్రంలోకి అనుమతించని సిబ్బంది



ఉల్వల అంజమ్మ

జోగిపేట (అందోల్) : గురువారం అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జోగిపేట పట్టణానికి చెందిన ఉల్వల అంజమ్మ అనే మహిళ మహిళ ఒక్క నిమిషం ఆలస్యం అవ్వడంతో పోలింగ్ కేంద్రంలోకి అనుమతించలేదు. నాలుగు గంటల సమయంలో ఓటర్ స్లిప్ తీసుకొని ఓటు వేయడానికి వచ్చానని, దీంతోపాటు ఆధార్ కార్డు లేదా ఏదైనా ఐడీ కార్డు తీసుకురమ్మన్నారని తెలిపారు. ఇంటికి వెళ్లి ఆధార్ కార్డు తీసుకొచ్చేసరికి సమయం అయిపోయిందని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించలేదని వాపోయారు.

బతికి ఉన్నా జాబితా నుంచి తొలగించారు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలోని 6వ వార్డుకు చెందిన బోరంచ భాగన్న గురువారం ఉదయం ఖేడ్ పటణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటు వినియోగించుకునేందుకు భార్యతోపాటు వచ్చాడు. ఆయన తన ఓటరు కార్డును చూపించినప్పటికీ జాబితాలో పేరు లేదని అధికారులు తెలపడంతో తాను బతికి ఉన్నప్పటికీ అధికారులు జాబితా నుంచి పేరు తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖేడ్ పట్టణానికి చెందిన పలువురి ఓట్లు కొండాపూర్ తండా పోలింగ్ బూత్‌లో రావడంతో అక్కడికి ఇబ్బంది పడుతూ వెళ్లి ఓటు వేశారు. తండాకు చెందిన కొందరికి ఓటరు కార్డు ఉన్నా ఓటు హక్కు జాబితాలో లేకపోవడంతో ఓటు వేయకుండా వెనుదిరగాల్సి వచ్చింది. ఖేడ్ జంట గ్రామం మంగల్‌పేట్‌కు ఓటర్లకు సంబంధించి 180, 181 బూత్‌లు మంగల్‌పేట్ ప్రాథమిక పాఠశాలలో ప్రతీ ఎన్నికల్లో ఏర్పాటు చేస్తారు. కాగా ఈసారి బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడంతో మంగల్‌పేట్ వాసులు అక్కడికి వెళ్లి ఓటు వేసేందుకు ఇబ్బందులు పడ్డారు.

ప్రత్యేక నిఘాలో ఎన్నికలు

- పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్
- ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలింపు



సంగారెడ్డిలో వీడియోగ్రఫీ తీయిస్తున్న నోడల్ అధికారి రవీందర్ రెడ్డి

సంగారెడ్డి : ప్రత్యేక నిఘా మధ్యలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికలు జరిగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలతోపాటు పలు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ ఎన్నికల అధికారులు ఆయా సెంటర్లను సందర్శించి ఓటింగ్ సరళిని ఎప్పటికప్పుడూ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ సెంటర్‌లో ఫొటోగ్రాఫర్లతో వీడియోలు తీయించారు. ఎన్నికలు ముగిసిన అనంతరం ఈవీఎంలను ప్రత్యేకంగా సీల్ వేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.



జహీరాబాద్ అల్లీపూర్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

ఓటెత్తారు



పోలింగ్ సరళి (శాతంలో)..

నియోజకవర్గం	9గంటలు	11గంటలు	1గంట	3గంటలు	శాతం
నారాయణఖేడ్	10.35	26.02	45.43	59.25	81.00
అందోల్ (ఎస్సీ)	14.03	26.84	43.29	58.23	84.76
జహీరాబాద్ (ఎస్సీ)	09.99	23.00	38.44	57.66	79.84
సంగారెడ్డి	11.34	21.60	37.85	61.13	70.15
పటాన్‌చెరు	06.23	16.17	44.79	48.32	69.80

- పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన ఓటర్లు..
- జిల్లా వ్యాప్తంగా 76.35 శాతం నమోదు
- ఉత్సాహంగా ఓటేసిన యువకులు
- ఉదయం నుంచే బారులు..
- పలుచోట్ల ఈవీఎంల మొరాయింపు..
- ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి : బారులు తీరిన ఓటర్లు.. ఉత్సాహంగా ఓటేసిన యువ ఓటర్లు.. తరలివచ్చిన వృద్ధులు, దివ్యాంగులు.. ఓటుహక్కును వినియోగించుకున్న ప్రముఖులు.. కొన్నిచోట్ల ఈవీఎంల మొరాయింపులు.. పలుచోట్ల కార్యకర్తల మధ్య ఘర్షణలతో జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ.. సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ఐదు గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఓటర్లు



నాగులపల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద పర్యవేక్షిస్తున్న డీఎస్పీ బాలాజీ

పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది.

జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 13.93 లక్షల మంది ఓటర్లు ఉండగా, అన్ని పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులతో కలిపి 102 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఉదయం ఏడు గంటల లోపే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం మందకోడిగా సాగిన పోలింగ్ 11 గంటల తర్వాత ఒక్కసారిగా పుంజుకుంది. మధ్యాహ్నం 3 గంటల వరకు భారీగా పోలింగ్ నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 76.35 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అందోల్‌లో అత్యధికంగా 84.76 శాతం నమోదు కాగా, అత్యల్పంగా పటాన్‌చెరులో 69.80 శాతం నమోదు అయ్యింది.

ఓట్లు గల్లంతు..

పలు నియోజకవర్గాల్లో ఓట్లు గల్లంతయ్యాయి. పటాన్‌చెరు నియోజకవర్గంలో పలుచోట్ల తమ ఓట్లు గల్లంతయ్యాయని ఓటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల్లో కొందరు ఓట్లు ఉంచి, మరికొందరి ఓట్లు తొలగించారని రామచంద్రాపురంలో ఓటర్లు వాపోయారు. నివాసం ఉండే ప్రాంతాలకు దూరంగా పోలింగ్ కేంద్రాలను కేటాయించడంతో ఓటర్లు కొన్ని చోట్ల ఇబ్బంది పడ్డారు.

మొరాయించిన ఈవీఎంలు

జిల్లాలో పలుచోట్ల ఈవీఎంలు మొరాయించాయి. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. పోలింగ్ మధ్యలో కూడా ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ పోలింగ్ కేంద్రం, నారాయణఖేడ్‌లోని జుకల్, హంగుర్గాలో, పటాన్‌చెరులోని జేపీనగర్, అమీన్‌పూర్‌లలో, పుల్కల్ మండలం కోడూర్‌లో, కంగ్టి మండలం బాన్సువాడ (డీ) కేంద్రంలో, అందోల్ మండలం తాలెల్మలో, ఝరాసంగం మండలం పాట్‌పల్లిలో ఈవీఎం మొరాయించాయి. నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్‌పేట్‌లోని 179 బూత్‌లో వెలుతురు లేకపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు.

పలుచోట్ల స్వల్ప ఘర్షణలు..

పోలింగ్ సందర్భంగా పలుచోట్ల చెదురు మదురు ఘటనలు జరిగాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాటలు జరిగాయి. దీంతో పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. మునిపల్లి మండలం పెద్దగోకులారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవ జరిగింది. సదాశివపేట్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పటాన్‌చెరు మండలం చిట్కుల్ వద్ద బీఎస్పీ, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం నెలకొంది. ఓ పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారని మరో పార్టీ నేతలు ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాలను అక్కడి నుంచి చెదరగొట్టారు.

పోలింగ్ కేంద్రం వద్ద లాఠీచార్జి

- హత్నూరలో ఆందోళన చేసిన పలు పార్టీల నాయకులు

హత్నూర(సంగారెడ్డి): మండల కేంద్రమైన హత్నూర పోలింగ్ కేంద్రం వద్ద ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలింగ్ కేంద్రానికి కొద్ది దూరంలో ఆయా రాజకీయ పార్టీల కార్యకర్తలు ప్రచారం చేయడంతోపాటు బీజేపీ నాయకులు ప్రధాని మోదీ ఫ్లకార్డులు పట్టుకొని ప్రచారం చేస్తుండగా పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ రెడ్డి కార్డులను తొలగించాలని సూచించారు. అయినప్పటికీ వారు తీయకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు, బీఆర్ఎస్ కార్యకర్తల పై లాఠీచార్జి చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్, సీనియర్ నాయకులు నిరుడి అశోక్‌కు గాయాలయ్యాయి. దీంతో పలు పార్టీల నాయకులు రోడ్డుపై బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అకారణంగా అన్ని పార్టీల నాయకులపై లాఠీచార్జ్ చేసిన సీఐ ప్రవీణ్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని పలు పార్టీల నాయకులు డిమాండ్ చేశారు.



ఆందోళన చేస్తున్న నాయకులు

ఓటేసి వచ్చేసరికి పత్తి దగ్ధం

- రూ.3 లక్షల మేర నష్టం
- లబోదిబోమంటున్న కౌలు రైతు

వట్‌పల్లి(అందోల్): ఓ రైతు ఓటేసి వచ్చే సరికి పత్తి దగ్ధమైంది. ఈ ఘటన అందోల్ మండల పరిధిలోని దానంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దానంపల్లి గ్రామానికి చెందిన కానపురం బాలయ్య అనే రైతు తన కుటుంబంతో కలిసి గురువారం ఓటేయడానికి వెళ్లాడు. ఓటేసి తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంట్లోని పత్తికి నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయింది. ఆరు ఎకరాలను కౌలుకు తీసుకొని పత్తి పంట వేసి మొదటి తీత తీశారు. పూర్తిగా తీశాకే విక్రయిద్దామని అనుకొని ఇంట్లోనే ఉంచడంతో ప్రమాదవశాత్తు దగ్ధమైంది. రూ.3లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు. అప్పు తీసుకొచ్చి పంట వేస్తే బూడిద పాలు కావడంతో బాధిత కుటుంబం లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధిత రైతు

చలో ఢిల్లీ.. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాధనే లక్ష్యం
- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

నిజాంపేట(మెదక్): దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చేయాలని, భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీ విధానాలను నిరసిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని దానిలో భాగంగా డిసెంబరు 4న జరిగే చలో ఢిల్లీకి దళితులు తరలిరావాలని దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. గురువారం నస్కల్‌లో దానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం సిద్ధపడడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో పంగ ప్రశాంత్, కొమ్మాట మోహన్, బొర్ర శ్రీ కాంత్, మద్దికుంట బాను పాల్గొన్నారు.

పోలీస్ యాక్ట్ అమలు

- ఎస్పీ సీహెచ్.రూపేష్

సంగారెడ్డి : శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజులపాటు (డిసెంబర్ 1వ తేదీ నుంచి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్–1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉత్సాహంగా మొదటి ఓటు..



మొదటిసారి ఓటేసిన సాయిరాజ్



భారతినగర్ డివిజన్‌లో జమ సుహాన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మొదటిసారిగా ఓటు హక్కు పొందిన యువతీ, యువకులు ఉత్సాహంతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో చాలా సంతోషంగా ఉందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమయం కోసం ఎప్పటినుంచో వేచి ఉన్నామని పలువురి యువతీ,యువకులు చెప్పుకొచ్చారు.



ఓటేసిన దామోదర రాజనర్సింహ



సిరా గుర్తు చూపుతున్న చంటి క్రాంతి కిరణ్



నారాయణఖేడ్: ఓటేసిన సంగప్ప



జహీరాబాద్: ఓటేసిన మాణిక్‌రావు



సంగారెడ్డి: ఓటేసిన మామిడి రాజు దంపతులు



సంగారెడ్డి : కుటుంబ సభ్యులతో జగ్గారెడ్డి



జోగిపేట (అందోల్) : ఓటేసిన బాబు మోహన్



నారాయణఖేడ్: సిరా గుర్తుతో పట్లోళ్ల సంజీవరెడ్డి



పటాన్‌చెరు టౌన్: ఓటేసిన మహిపాల్‌రెడ్డి



పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్



నారాయణఖేడ్: బీఆర్ఎస్ అభ్యర్థి ఎం.భూపాల్‌రెడ్డి



సిరా గుర్తు చూపుతున్న కాట శ్రీనివాస్ గౌడ్



ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్



జహీరాబాద్: పట్టణంలోని అల్లీపూర్‌లో ఓటేసిన బీజేపీ అభ్యర్థి రాంచందర్ రాజనర్సింహ



సంగారెడ్డి : కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన చింతా ప్రభాకర్

గజ్వేల్‌లో ధర్మమే గెలుస్తుంది

ఓటర్లు చైతన్యవంతులు: ఈటల

జగదేవ్‌పూర్(గజ్వేల్): గజ్వేల్ ఓటర్లు చైతన్యవంతులని, గజ్వేల్‌లో ధర్మమే గెలుస్తుందని గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం జగదేవ్‌పూర్, అలిరాజ్‌పేట గ్రామాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలు చాలా చైతన్యవంతులని, ప్రతి ఒక్కరూ కథానాయకులై పనిచేశారని తెలిపారు. మూడో తేదీన గజ్వేల్ గడ్డపై బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగదేవ్‌పూర్‌లో ఈటల కారు దిగగానే బీఆర్ఎస్ నాయకులు జై తెలంగాణ నినాదాలు చేయగా వారికి వ్యతిరేకంగా బీజేపీ నేతలు జై ఈటల అంటూ నినాదాలు చేశారు. ఇరువురిని పోలీసులు చెదరగొట్టారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ప్రసాద్‌రావు, సురేశ్, నాగరాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈటల రాజేందర్

దుబ్బాకలో విజయం మాదే..

బీఆర్ఎస్ అభ్యర్థి. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాకటౌన్: పోలింగ్ సరళిని చూస్తుంటే తాను భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక ప్రజలు బీఆర్ఎస్ కు అండగా నిలిచి ఓట్లు వేశారని అన్నారు. తనకు అండగా నిలిచి ఓట్లు వేసిన ఓటర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహార్‌రావు, సోలిపేట సతీష్‌రెడ్డి, రొట్టె రాజమౌళి, కోమటిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి, గుండెల్లి ఎల్లారెడ్డి, పల్లె వంశీకృష్ణాగౌడ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి


సంగారెడ్డిలోని పోలింగ్ కేంద్రం వద్ద క్యూ లైన్‌లో నిల్చున్న ఓటర్లు


నారాయణఖేడ్: ర్యాకల్ గ్రామంలో బారులు తీరిన మహిళలు

ఈవీఎంలలో ఓటరు తీర్పు

ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద జనం పోటెత్తారు. ఉదయం నుంచే బారులుదీరారు. బరిలో నిలిచిన అభ్యర్థులు కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడంతో అధికారులు, నాయకులు ఊపిరిపీల్చుకున్నారు.


కోహెడలో తొలిసారి ఓటేసిన యువతి


చిన్నశంకరంపేటలో తొలిసారి ఓటేసిన యువ ఓటర్లు


సిద్దిపేట : చంటిబిడ్డతో ఓటేసేందుకు వచ్చిన మహిళ


దుబ్బాక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్యూలైన్‌లో నిలబడిన పురుషులు


వైద్యశిబిరంలో మంత్రి హరీశ్


జహీరాబాద్: అల్లీపూర్‌లో..


జిన్నారం: గడ్డపోతారంలో ఓటుహక్కును వినియోగించుకున్న అయ్యప్ప స్వాములు


సంగారెడ్డి : ఓటు వేసేందుకు వృద్ధుడిని వీల్ చైర్‌లో తీసుకొస్తున్న పోలింగ్ సిబ్బంది


దుద్దెడలో ఓటేసి సెల్ఫీ తీసుకుంటున్న దంపతులు


కొహెడలో ఓటు వేసిన యువతులు


చేర్యాల: వీల్ చైర్‌లో దివ్యాంగుడిని తీసుకొస్తున్న సిబ్బంది


ఓటర్ల వేలికి సిరా పెడుతున్న అధికారి


నంగునూరు : రాంపూర్‌లో పోలీసుల సహాయంతో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు


జిన్నారం: బొల్లారంలో ఓటు వేసేందుకు లైన్‌లో నిల్చున్న మహిళలు


సంగారెడ్డి : పోలింగ్ కేంద్రానికి తరలివస్తున్న వృద్ధురాళ్లు


సిద్దిపేట : వీల్‌చైర్ పై ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న సిబ్బంది

ఈవీఎంల అడ్డగింత


అధికారికి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

జగదేవపూర్(గజ్వేల్): కుకునూర్ పల్లి మండలం పీటీ వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ ఫొటో గుర్తు పక్కన ఇంకుతో మార్కింగ్ చేశారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఈవీఎంలను తరలింపును గురువారం రాత్రి అడ్డుకున్నారు. వాటిని చెక్ చేసిన తర్వాతనే తరలించాలని పట్టుబట్టారు. రాత్రి ఎనిమిదిన్నర వరకు పోలింగ్ కేంద్రాల్లోనే ఉంచారు. దీంతో ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది, పోలీసులు గ్రామానికి చేరుకుని ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందించారు. సమస్య సద్దుమణగడంతో ఈవీఎంలను తరలించారు.

తొలి ఓటు సంబురం

- మొదటిసారి ఓటు ఉపయోగించుకున్న యువత
- నిజాయితీగా ఓటేయడం గర్వంగా ఉందంటున్న పౌరులు

సిద్దిపేట ఎడ్యుకేషన్: ప్రజాస్వామ్యం విజయవంతం కావడంలో ఓటు హక్కు ఎంతో కీలకం. ముఖ్యంగా ఈ విషయంలో యువత బాధ్యతగా ఓటు వేయాల్సి ఉంటుంది. సిద్దిపేట జిల్లా పరిధిలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో 18 నుంచి 19 ఏళ్ల వయస్సు గల ఓటర్లు 28535 మంది ఉన్నారు. అత్యధికంగా గజ్వేల్‌లో 8844, హుస్నాబాద్‌లో 7293, సిద్దిపేట 6337, దుబ్బాకలో 6061 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 80 శాతానికి పైగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి సారి ఓటు వేసిన పలువురి అభిప్రాయాలు వారి మాటల్లో...



బాధ్యత పెంచింది



మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకోవడం గొప్ప అనుభూతి. కొంతవరకు రాజకీయాల గురించి తెలుసు. చట్టసభలకు ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఓటు వేసిన తర్వాత నాపై పౌరునిగా మరింత బాధ్యత పెరిగింది.

– వివేక్‌సాయిగౌడ్, చంద్లాపూర్, సిద్దిపేట

సంతృప్తినిచ్చింది



ఫస్ట్‌టైం ఓటు వేయడం ఆనందంగా ఉంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. దీనిపై ప్రజల్లో మరింత అవగాహన తీసుకురావాలి.

– గంద్యాడపు శ్రీహిత, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, మాచాపూర్, సిద్దిపేట

సంతోషంగా ఉంది



మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకుని పరోక్షంగా పాలనలో భాగస్వాములం అయ్యామనే భావన బాగుంది. మంచి నాయకుడికే ఓటు వేశాను. భవిష్యత్‌లో కూడా తప్పకుండా ఓటువేస్తా.

–నంట భవానీరెడ్డి, కొండాపూర్, దుబ్బాక

నా బాధ్యతను నిర్వర్తించా..



మొదటి సారి ఓటు వేసి నా బాధ్యతను నిర్వర్తించాను. ఇక చట్టసభకు ఎన్నికైన నాయకులు ప్రజలకు సేవ చేయడం మరిచిపోకూడదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీ అందరికీ ఉపయోగపడే పథకాలు చేపట్టాలి.

– భూంపల్లి కార్తీక్‌రెడ్డి, రామ్‌నగర్, సిద్దిపేట

ధనిక, పేద తేడా లేనిది..



ధనిక, పేద, స్త్రీ, పురుష తదితర తేడాలు లేకుండా పొందే ఓటు హక్కును మొదటి సారి సక్రమంగా వినియోగించుకున్నాను. ఎన్నికైన నాయకులు సరిగా పనిచేయకుంటే అప్పటికప్పుడు తొలగించే అధికారం ఓటర్లకు కల్పించాలి. –బొలుమల్ల శివాని, కొహెడ, హుస్నాబాద్

మరిచిపోలేని అనుభూతి



మొదటి సారి ఓటు వేయడం మరిచిపోని అనుభూతి. బాగా ఆలోచించి పనిచేసే ప్రభుత్వానికి ఓటు వేశా. నిజాయితీ పరులైన నాయకులను ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారానే కలుగుతుంది.

– దుద్దెడ అజయ్, తొగుట, దుబ్బాక

పౌరుడిగా నా బాధ్యత



ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా పూర్తిస్థాయి పౌరుడిగా నాపై మరింత బాధ్యత పెరిగింది. ప్రజాస్వామ్యంలో చట్టసభలకు ప్రతినిధులను ఎన్నుకోవడం మొదటి విధిగా భావిస్తున్న. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీగా ఓటు వేశాను.

– పిట్ల సందీప్, నారాయణరావుపేట, సిద్దిపేట

మొదటి ఓటు వేయాలని ఎదురుచూశా..



కొల్చారం(నర్సాపూర్): మొదటి సారిగా ఓటు వేసేందుకు రెండేళ్లుగా ఎదురు చూస్తున్న. ఇప్పటికీ నా కల నెరవేరింది. యువతకు ఉపాధి కల్పించాలన్న నిర్ణయంతో ఏకీభవించే పార్టీకి ఓటు వేశా. ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలి.

– కుమార్,చిన్న ఘనాపూర్, కొల్చారం మండలం

ఓటెయ్యడానికి వచ్చి.. గుండెపోటుతో మృతి


స్వామి (ఫైల్)

మిరుదొడ్డి(దుబ్బాక): బతుకు దెరువు కోసం వలస వెళ్లిన ఓ వ్యక్తి ఓటు వేడానికి సొంతూరుకు వచ్చి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన బాస స్వామి (52)కి ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తి లేదు. చాలా కాలం క్రితం బతుకు దెరువు కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లి కూలీ పనులు చేసుకుంటూ భార్య కళావతి, నలుగురు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఇలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో స్వామి తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. గురువారం ఓటేయడానికి పోలింగ్ స్టేషన్ వద్దకు వెళ్లాడు. ఆధార్ కార్డు, ఓటరు స్లిప్ తీసుకురాకపోవడంతో మళ్లీ ఇంటికి వెళ్లాడు. వాటిని తీసుకుని వస్తుండగా చాతిలో నొప్పిగా ఉందంటూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. గ్రామస్తులు సపర్యలు చేస్తుండగానే స్వామి అక్కడికక్కడే తుది శ్వాస వదిలాడు. దీంతో మృతుడి కుటుంబంలో విషాదం నెలకొంది.

పోలింగ్ సరళిపై అభ్యర్థుల ఫిర్యాదు


పోలింగ్ కేంద్రం వద్ద వివిధ పార్టీల నాయకులు

సిద్దిపేటజోన్: స్థానిక శ్రీ చైతన్య స్కూల్ పోలింగ్ స్టేషన్(170)లో ఓటర్ల స్లిప్, వీవీ ప్యాట్ ల మధ్య లెక్క పొంతన లేదని ఆయా పార్టీల అభ్యర్థులు గురువారం రాత్రి అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలింగ్ సందర్భంగా 924 ఓటర్ల స్లిప్‌లకు గాను పోలింగ్ ప్రక్రియ అనంతరం వీవీ ప్యాట్‌లలో 920 మాత్రమే ఉన్నాయని ఏజెంట్లు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఒక దశలో కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల అభ్యర్థులు పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ఎన్నికల అధికారులతో ఇదే విషయం పై చర్చించారు. సమస్య తీవ్రతరం కాకుండా పెద్ద ఎత్తున పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సమస్య గురించి అభ్యర్థులు పై అధికారులకు లేఖ రూపంలో ఫిర్యాదు చేయడంతో సద్దుమణిగింది

డబ్బు పంచిన వ్యక్తిపై కేసు

దుబ్బాకరూరల్: మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామంలో కొంత మంది ఓటర్లకు డబ్బులు పంచుతుండగా ఎఫ్ఎస్‌టీ టీం పట్టుకుంది. సమాచారం అందుకున్న సీఐ కృష్ణ అక్కడికి చేరుకుని డబ్బు పంచుతున్న వేణుగోపాల్ రెడ్డిని అదుపులోకి తీసుకుని అతని నుంచి రూ.88వేల నగదే స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్ఎస్‌టీ టీం ఇన్‌చార్జి యాదవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.